సూర్య
నేటి దినపత్రిక
18వ సంవత్సరం
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
బుధవారం,9 ఏప్రిల్ 2025 8 పేజీలు

# కొల్లేరులో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

**– ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** కొల్లేరులో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టి, స్థానిక ప్రజలకు కూడా జీవనోపాధిని మెరుగుపరిచేలా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఏలూరు రూరల్ మండల పరిధిలోని మాధవపురం పక్షుల అటవీ సంరక్షణ కేంద్రంలో టూరిజం అభివృద్ధి చేసే కార్యాచరణపై ఫారెస్ట్ శాఖ సహా పలు శాఖల అధికారులతో జెడ్పీ అతిథి గృహంలో ఎమ్మెల్యే చింతమనేని సమావేశం నిర్వహించారు. టూరిజం అభివృద్ధితో పాటు స్థానిక కొల్లేరు ప్రజలకు మెరుగైన

- తరువాయి 2లో..

## సీఎం చంద్రబాబు పర్యటనకు

# పటిష్ట ఏర్పాట్లు

**11న జరిగే పర్యటనకు అధికారులతో కలిసి పరిశీలించిన మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి**





**ఆగిరిపల్లి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలనీ రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబాబునాయుడు ఈ నెల 11వ తేదీన నూజివీడు నియోజకవర్గంలో పర్యటించనున్న దృష్ట్యా పర్యటన ఏర్పాట్లను మంగళవారం ఆగిరిపల్లిలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి .ధాత్రిరెడ్డి, వివిధ శాఖల అధికారులతో కలిసి రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, పౌరసంబంధాలశాఖమంత్రి కొలుసుపార్థసారధి పరిశీలించారు. ఈసందర్భంగా ఆగిరిపల్లిలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈనెల 11వతేదీ అగిరిపల్లిలో

- తరువాయి 2లో..




## స్కూటీ డిక్కీలో డబ్బు దోచుకునే

# దొంగల అరెస్టు

**– జిల్లా ఎస్‌పి కె.ప్రతాప్ శివకిశోర్ వెల్లడి**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్కూటీ డిక్కీ దొంగతనాలతో పాటుగా జులుం ప్రదర్శించి దొంగతనాలకు పాల్పడిన దొంగలను పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 5 లక్షల రూపాయలు,ఒక పల్సర్ మోటర్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్‌పి కె.ప్రతాప్ శివ కిశోర్ విలేకరులకు వివరాలు వెల్లడించారు. ఏలూరు మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన రెండు డిక్కీ దొంగతనాలు కేసులలో నిందితులను గుర్తించి,వారి వద్ద నుండి 5లక్షల రూపాయలు, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. ఏలూరు జిల్లా ఎస్‌పి కె.ప్రతాప్ శివ కిశోర్ ఆదేశాల మేరకు ఎస్‌డిపిఓ డి.శ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో,సిఐ కోటేశ్వరరావు ఏలూరు 3టౌన్ పోలీస్ స్టేషన్ సిహెచ్.రాజశేఖర్, సిసిఎస్ పోలీస్ స్టేషన్ ప్రత్యేక బృంద సభ్యులు ఎస్ఐ పిరాంబాబు, ఎస్ఐ పి.అప్పారావు సిబ్బందితో

- తరువాయి 2లో..

## మృతురాలి కుటుంబానికి

# న్యాయం చేయాలంటూ ధర్నా,రాస్తారోకో

**మృతదేహంతో గంటలకొద్ది రహదారిపై బైఠాయించడంతో నిలిచిన వాహనాలు**
**ఎర్రటి ఎండలో మహిళలచే 'ఉయ్ వాంట్ జస్టిస్' నినాదాలతో మార్మోగిన రహదారి**





**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన మూడు నెలల గర్భిణీ గురించి కుటుంబ సభ్యులు,గ్రామస్తులు తమకున్యాయం చేయాలని కోరుతూ ముదినేపల్లి-బంటుమిల్లి ప్రధాన రహదారిపై మృతదేహాన్ని పెట్టి పెద్ద సంఖ్యలో ధర్నా, రాస్తారోకో చేశారు. ముదినేపల్లి మండలం వడాలి గ్రామానికి చెందిన గుండాబత్తిన తిరుపతయ్య కుమార్తె తనుశ్రీని అదే గ్రామానికి చెందిన బెజవాడ అనిల్ అనే యువకుడు ప్రేమవివాహం చేసుకున్నాడు. ఈక్రమంలో ఆమెగర్భవతి అయింది. ఈనెల27న ఇంటిలో శవమై కనిపించడంతో దీనిపై మృతురాలి తండ్రి ముదినేపల్లి పీఎస్‌లో ఫిర్యాదు చేయగా డి.ఎస్.పి శ్రావణ్ కుమార్ ఎస్సైతో కలిసి విచారించి కేసు నమోదు చేయడం

- తరువాయి 2లో..

## హామీలు అమలులో

# చంద్రబాబు ఘోర వైఫల్యం

**– శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ధ్వజం**
**– కోలాహలంగా ఏలూరు జిల్లా వైఎస్ఆర్‌సిపి సమావేశం**





**ఏలూరు,మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల హామీలు అమలు చేయటంలో ఘోరంగా విఫలమయ్యారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్, శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆరోపించారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో ఒక్క పింఛన్ తప్ప ఇంకా ఏదీఅమలు చేయలేదనీ, ప్రజలకు దారుణంగా మోసం చేశారని విమర్శించారు. స్థానిక మినీబైపాస్ లోని క్రాంతి కళ్యాణమండపంలో మంగళవారం వైఎస్సార్‌సీపీ ఏలూరు జిల్లా కార్యకర్తలు, నేతల ఆత్మీయ సమావేశం జిల్లా పార్టీ అధ్యక్షులు, కైకలూరు మాజీశాసనసభ్యులుదూలంనాగేశ్వరరావు (డిఎన్ఆర్) అధ్యక్షతన జరిగింది. బొత్ససత్య నారాయణ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ

- తరువాయి 2లో..

# సీఎం చంద్రబాబు పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

**మొదటిపేజి తరువాయి**

వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారన్నారు.ఈనెల11వ తేదీ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి రాష్ట్రస్థాయి ఉత్సవాలను ఆగిరిపల్లిలో నిర్వహించడం జరుగుతుందని, సదరు కార్యక్రమాలలో ముఖ్యమంత్రి పాల్గొంటారన్నారు.బలహీనవర్గాల పనిస్థలం వద్దకువెళ్లివారి సమస్యలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకుం టారన్నారు. బలహీనవర్గాల అభ్యున్నతికి, వారి జీవనోపాధికి,వారి ఆర్థికాభివృద్ధికిరాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయం ప్రతిబింబించే విధంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.చేతివృత్తులు చేసుకునే శాలివాహనులు,రజకులు వంటి బలహీనవర్గాలకువారికి అవసరమైన పనిముట్లు అందించడంతో పాటు, వారి సమస్యలను తెలుసుకుని వారి ఆర్థికాభివృద్ధికి రుణాలు అందచేస్తారన్నారు. నియోజక వర్గంలో సమస్యలను రాష్ట్రముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి పార్థసారథి చెప్పారు.ఈ సందర్భంగా అగిరిపల్లి శివారు వడ్లమానులో హెలిప్యాడ్,బహిరంగ సభకు సంబందించినఅధికారులు ప్రతిపాదించిన ప్రదేశాలను మంత్రి పరిశీలించారు.హెలిప్యాడ్‌కు ప్రతిపాదించిన స్థలంలో హెలికాప్టర్ లాండింగ్ అయ్యేందుకు అనువైన ప్రదేశాన్ని గుర్తించాలని, పరిసర ప్రదేశాలలోపటిష్టమైన భద్రతాఉండేలాస్థలాన్ని గుర్తించాలన్నారు. బహిరంగ సభకు హాజరయ్యే ప్రజల సంఖ్య ననుసరించి అంత సామర్థ్యం కలిగిన ప్రదేశాన్ని గుర్తించాలన్నారు.వేసవి దృష్ట్యా బహిరంగ సభలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, టెంట్లు, కుర్చీలు, వంటి ఏర్పాట్లు చేయాలన్నారు.

హెలీప్యాడ్,బహిరంగ సభల వద్ద పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేయాలనీ అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, సబ్ కలెక్టర్ ,బి,స్మరణ్ రాజ్, తహసీల్దార్‌ప్రసాద్,ఎంపిడిఓ,వేణు,మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీరామకృష్ణ, శ్రీనివాసు,ఎ,సతీష్,గణేష్ ,నాని, స్థానికనాయకులు, ప్రజాప్రతినిధులు,తదితరులు, పాల్గొన్నారు.

## ఘనంగా పెన్షనర్ల పితామహుడు స్వర్గీయ డిఎస్ నకరా జయంతి వేడుకలు



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** పెన్షనర్ల పితామహుడు స్వర్గీయ డిఎస్ నకరా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ భవనములో అధ్యక్షులు బిహారికుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు .సమావేశంలో తొలుతగా స్వర్గీయ డి.ఎస్.నకరా కాంస్య విగ్రహానికి పూలదండలు నివాళులుసమర్పించారు.ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లపై తలపెట్టిన వ్యతిరేక చర్యలను స్వర్గీయ నకరా స్ఫూర్తి తో ప్రతి ఘటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన సలహాదారు వి.కె.వీరారావు సహాధ్యక్షుడు కె.బాలకృష్ణ, వంగపండు రాంమోహన్ రావు, వై.యస్ మూర్తి, ఎం డి.ముస్తాఫా, కె.వెంకటేశ్వర రావు, పివి పాపారావు, గాజుల మురళీకృష్ణ, పి.జయరాజు, ఎం అర్జునరావు, కార్యవర్గ సభ్యులు సభ్యులు పాల్గొన్నారు.

## చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం



**ఏలూరు,మేజర్ న్యూస్:** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు దాతలు, సంస్థలు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే బడేటి చంటి ప్రశంసించారు. అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం ఇస్కాన్ ఆధ్వర్యంలో మంగళవారం పాతబస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే చంటి ప్రారంభించారు. స్వయంగా పాదచారులకు, వాహనదారులకు మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ మరింత మంది దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ శాఖ అధ్యక్షులు రాధావల్లభ దాస్,ఎఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, టిడిపి నాయకులు ఆర్నేపల్లి తిరుపతి, త్రిపర్ణ రాజేష్, బొద్దాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టిఎస్ఓ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** స్థానిక శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఐఎన్‌టిఎస్ఓ జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపారు. ఈసందర్భంగా పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.సోహిని మాట్లాడుతూ ఫైనల్‌లో ఎంపిక అయిన విద్యార్థులు 14 మొదటి రెండవ మూడవ బహుమతులు పొందారని,కన్సోలేషన్,స్పెషల్ ప్రైజ్‌లు 78 ,గోల్డెమెడల్ ం మెరిట్ సర్టిఫికెట్‌లతో కలుపుకుని మొత్తం 140 మంది సెలెక్ట్ అయ్యారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య అకడమిక్ వి.భార్గవ్ కిరణ్, ఎఓ ముఖేష్ బాబు,ఐఎన్‌టిఎస్ఓ ఇంఛార్జి జి.శ్రీను,ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

జాతియా స్థాయి లో విజయం సాధించిన విద్యార్థులను శ్రీ చైతన్య పాఠశాలల ఆర్.ఐ సి.హెచ్ ఉదయ భాస్కర్, సమన్వయాకర్త సి.హెచ్ వెంకటేశ్వరరావు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## పోలీసు కుటుంబాలకు కారుణ్య నియామకాలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఉద్యోగ నిర్వహణలో ఆసువులు బాసిన సిబ్బంది కుటుంబ సభ్యులకు కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలను పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ అందచేశారు. 6వ బెటాలియన్, ఏపీఎస్పీ,మంగళగిరిలో సేవలందించి విధి నిర్వహణలో అమరుడైన పీసీ 890 కోట్నాని తారక రామారావు సతీమణి రాంబా జయకి, కొడమంచిలి ఆదిలక్ష్మి భర్త మధు కుమార్ ఏఆర్పిసి 47 రాజమండ్రి అనువారూ కారుణ్య నియామకం ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు విభాగంలో విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అమరుల కుటుంబాలను ప్రోత్సహించడం, ఆదుకోవడం మా ప్రధాన బాధ్యత అటువంటి కుటుంబాలకు తోడుగా నిలబడేందుకు ప్రభుత్వం చేపట్టిన కారుణ్య నియామక విధానానికి అనుగుణంగా ఈ నియామకం చేపట్టడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్యచంద్రరావు ,పోలీస్ ఉన్నతాధికారులు, సంబంధిత విభాగాల అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కొల్లేరులో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

**మొదటిపేజి తరువాయి**

జీవనోపాధి కల్పించేదిశగా,అటవీ శాఖ నిబంధనలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని,మాధవ పురం పక్షుల సంరక్షణ కేంద్రంలో రోడ్‌బండ్ అత్యంత అధ్వాన్న స్థితిలో ఉంది అని,దాని అభివృద్ధి చేస్తే పర్యాటకులకు ఇబ్బంది లేకుండా ఉంటుందని, అదే విధంగా సుందరీకరణ, సోలార్ విద్యుత్ దీపాలు ఏర్పాటు,అప్రోచ్ రోడ్లుబలోపేతం చేసేలాప్రణాళిక రూపొందిం చాలని అధికారులకు సూచించారు.. ఈ సమావేశంలో జెడ్పీ సీ.ఈ.ఓ, డివిజనల్ ఫారెస్ట్ అధికారిని,సహా పలువురు ఇంజనీర్లు, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

## 13వ తేదీన 5,ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు పరీక్ష

**ఏలూరే,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో డా.బి. ఆర్.అంబేద్కర్ గురుకులాలు 2025-26 విద్యా సంత్సరానికి 5వ తరగతి,ఇంటర్ మొదటి సం. ప్రవేశాల కొరకు నిర్వహించే ప్రవేశ పరీక్ష ఈ నెల 13వ తేదీ ఆదివారం జరుగుతుంది. 13వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు 5వ తరగతి విద్యార్థులకు,మధ్యాహ్నం 2 గంటల నుండి 4.30 గంటల వరకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించబడును.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాల్ టికెట్స్‌ను ఈ https://apbragcet.apcfss.in వెబ్సైటు నుండి పొందగలరు. హాల్ టికెట్ ,ఏదైనా ఒక గుర్తింపు కార్డు (ఉదా:ఆధార్ కార్డు)తో పరిక్షకు హాజరు కావాలి.

## స్కూటీ డిక్కీలో డబ్బు దోచుకునే దొంగల అరెస్టు

**మొదటిపేజి తరువాయి**

ప్రత్యేకబృందాలుఏర్పాటయ్యాయి.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి,నేరాలుజరిగిన తీరుసిసి కెమారల ద్వారా నిందితులను గుర్తించి, ముద్దాయి లను మంగళవారం ఏలూరు మినీ బైపాస్ పెదపాడు. బ్రిడ్జి వద్ద అరెస్ట్ చేశారు.వారి వద్ద నుండి 2కేసులలో రూ. 5లక్షలు,పల్సర్ మోటార్ సైకిల్‌ని స్వాధీనం చేసుకున్నారు.

– **ముద్దాయిల వివరాలు** – షేక్ గాల్సిద్ ఏ సాహిద్ 29 కుమ్మరి బజార్,వీటీసీ మైలవరం మండలం,ఎన్టీఆర్ జిల్లా.బొంతు రాజశేఖర రెడ్డిఏ అమూల్ రెడ్డి27 చిలుకూరివారి గూడెం,మైలవరం మండలం, ఎన్టీఆర్ జిల్లా.ఈ కేసులో ప్రతిభ కనబరిచిన 3వ పట్టణపోలీస్‌స్టేషన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు ,సిసిఎస్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్,3 టౌన్ ఎస్ఐ పి రాంబాబు,ఎస్ఐ పి.అప్పారావు,హెచ్‌సి ఓం ప్రకాష్ ,సిసిఎస్ పోలీస్ స్టేషన్‌సిబ్బంది ఆహామాద్,రాజ్ కుమార్, రజని, రామకృష్ణను ఎస్పి అభినందించారు.విలేకరులసమావేశంలో ఎఎస్పిఎన్ సూర్య చంద్రరావు, ఎస్‌డిపిఓ డి.శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలంటూ ధర్నా,రాస్తారోకో

**మొదటిపేజి తరువాయి**

జరిగింది.మృతదేహానికి పంచనామాజరగడం, అనంతరం కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వడాలి సెంటర్లో ప్రధాన రహదారిపై మృతదేహాన్ని ఉంచి రోడ్డుపై బైఠాయించారు. దీనితో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. గ్రామస్తులు ,పోలీసులు చర్చలు జరిపినా బాధితులు ఏమాత్రం వినలేదు. ఈక్రమంలో మాకు న్యాయం జరిగే వరకూ వెనుదిరిగేది లేదనిచెప్పడంతో పెద్దసంఖ్యలో వాహనాల రాకపోకలు బంద్ అయ్యాయి. ఎస్సై వీరభద్రరావు, పోలీస్ సిబ్బంది గ్రామస్తులతో చర్చించారు. భర్త తన కుమార్తెను చంపి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నాడని తనుశ్రీ కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డి.ఎస్.పి ఫోన్లో , తాహసిల్దార్ సంఘటనాస్థలంలో బాధితులతో చర్చించి అనిల్‌ను కఠినంగాశిక్షిస్తామని , చట్టపరంగా అన్ని చర్యలు తీసుకుంటామని లిఖితపూర్వక హామీ ఇవ్వడంతో తనుశ్రీ కుటుంబ సభ్యులు,గ్రామస్తులు రాస్తారోకో విరమించారు. అనంతరం మృతదేహాన్ని భారీ ర్యాలీతో తీసుకెళ్లారు.

## హామీలు అమలులో చంద్రబాబు ఘోర వైఫల్యం

**మొదటిపేజి తరువాయి**

ఎన్నికల ముందు సంపదసృష్టిస్తామని ప్రగల్భాలు పలికిన సీఎం చంద్రబాబు నేడు డబ్బులు లేవంటూ సాకుగా చూపిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేయకుండా ప్రజలను కష్టాల్లోకి నెట్టారని ఆరోపించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో గత ఐదేళ్ళ కాలంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసి చూపించారని తెలిపారు. రాష్ట్ర మాజీమంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల సీఎం చంద్రబాబు మాజీ సీఎం జగన్ కట్టించిన స్కూల్‌కు వెళ్ళారనీ,అక్కడ స్కూల్ పిల్లలు ఇంగ్లిష్‌లో మాట్లాడుతుంటే చంద్రబాబు కళ్ళు తిరిగాయని ఎద్దేవా చేశారు. టీడీపీ ఎమ్మెల్యే కొలికిపూడి స్వయంగా మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో స్కూల్స్ దగ్గర మద్యం దుకాణం పెట్టలేదని చెప్పాడనీ, కూటమి పాలనలో టీడీపీ ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ నాలుగేళ్ళు ఓపిక పడితే భవిష్యత్ అంతా మనదేనని ధీమా వ్యక్తం చేశారు. మాజీ ఎంపీ కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ నేడు వైసీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి కేవలం యువత మాత్రమే కాకుండా గ్రామాల్లోని పార్టీ పెద్దలు,నాయకులు హాజరయ్యారనీ మీ కళ్ళల్లో మళ్ళీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలనే కసి కనిపిస్తోందని చెప్పారు. నాకు అర్హత లేదని అనుకున్నప్పుడు మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాకు ఏలూరు ఎంపీ సీటు ఇచ్చారనీ, ఆయన రుణం తీర్చుకునేందుకు సిద్ధమని చెప్పారు. ఏలూరు పార్లమెంట్ సమన్వయకర్త కారుమూరి సునీల్‌కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 10నెలల్లో ఈ ప్రభుత్వం ప్రజలకు చేసింది శూన్యం అన్నారు. కేవలం ప్రజలను భయభ్రాంతులకు గురిచేయటం, రౌడీరాజ్యం, గుండాగిరి చేయటం హత్యలు చేయటమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు.

ఈ కార్యాక్రమంలో ఏలూరు నియోజకవర్గం సమన్వయకర్త మామిళ్ళపల్లి జయప్రకాష్,నూజివీడు నియోజకవర్గం సమన్వయకర్త మేక వెంకట ప్రతాప అప్పారావు,పోలవరం నియోజకవర్గ సమన్వయకర్త తెల్లం బాలరాజు,చింతలపూడి నియోజకవర్గం సమన్వయకర్త కంభం విజయరాజు,ఉంగుటూరు నియోజకవర్గం సమన్వయకర్త పుప్పాల వాసుబాబు తదితరులు ప్రసంగించారు.

# బాధ్యతాయుతంగా పని చేసినప్పుడే జీవితంలో సంతృప్తి

**– జిల్లా వైద్య శాఖ అధికారి డా.గీతా బాయి**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో జిల్లా ఉప విస్తరణ, మీడియా అధికారిణిగా 38 సంవత్సరాల పాటు సుదీర్ఘ సర్వీసును పూర్తి చేసుకుని, అంకితభావంతో పనిచేసి పదవి విరమణ పొందిన పెనుమర్తి అనంతలక్ష్మిని సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన పదవీ విరమణ వీడ్కోలు సభలో జిల్లా వైద్య శాఖ అధికారి డా.గీతా బాయి, జిల్లా వైద్య శాఖలో వివిధ హోదాలలో పనిచేస్తున్న అధికారులు, మెడికల్ ఆఫీసర్లు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, బంధువులు అనంతలక్ష్మి దంపతులను శాలువాలు, పూల దండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గీతా బాయి మాట్లాడుతూ 38 సంవత్సరాలుగా విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి ఏ రిమార్కు లేకుండా పదవీ విరమణ చేయటం గొప్ప విషయమని అన్నారు. సహ ఉద్యోగులందరూ అనంతలక్ష్మినివిధినిర్వహణలో ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వివిధ హోదాల్లో పనిచేస్తూ ఉన్నత అధికారుల ఆదేశాలను పాటిస్తూ అంకితభావంతో పని చేశారని,పదవి వివరణ అనంతరం ఆమె కుటుంబ సభ్యులతో ప్రశాంత వాతావరణంలో ఆయురారోగ్యాలు,సుఖ సంతోషాలతో ఉండాలని జిల్లావైద్య శాఖ అధికారి డాక్టర్ గీతాబాయి ఆకాంక్షించారు.

2022 సంవత్సరం అక్టోబర్‌లో పదోన్నతి పొంది పశ్చిమగోదావరి జిల్లా ఉప విస్తరణ,మీడియా అధికారిగా పూర్తి సేవలు అందించి పదవీ విరమణ పొందడం జరిగినది. పెనుమర్తి అనంతలక్ష్మి సేవలు గురించి కోనసీమ జిల్లా అమలాపురం అడిషనల్ ఎస్పీ ఏ.ప్రసాద్,జిల్లా ఉప వైద్య శాఖ అధికారి డాక్టర్ భాను నాయక్,నోడల్ ఆఫీసర్ డాక్టర్ భావన మాట్లాడుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ పి.శ్రీనివాస్, డిఎన్ఎంఓక్రాంతి,మెడికల్ ఆఫీసర్లు, వివిధ హోదాలలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలు తగ్గించాలని ధర్నా



**వేలేరుపాడు,మేజర్‌న్యూస్ :** పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం భూదేవిపేట గ్రామంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండీ మునీర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ధరలుపెంచటం వలన పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్న వారికి ప్రభుత్వ నిర్ణయం సరైంది కాదన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచటం వలన అన్ని రకాల నిత్యవసరాల ధరలు పెరుగుతాయన్నారు. వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, మండల కార్యదర్శి బాడిశ రాము, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యర్రా మధు, నాయకులు మడివి కామయ్య, కురిమెళ్ళ వెంకటేశ్వర్లు, సోడే కన్నరావు, కారం ముత్యాల రావు కట్టి రాంబాబు కరక ముత్యాలు సోడే మారయ్య సరియం నాగులు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని సీపీఎం నిరసన



యలమంచిలి,మేజర్‌న్యూస్: పెంచిన వంటగ్యాస్ ధరలను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి కానేటి బాలరాజు ప్రభుత్వాలు డిమాండ్ చేస్తారు, మంగళవారం మండలంలోని చించినాడ గ్రామంలో పెంచిన గ్యాస్ ధరలను ధరలను తగ్గించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈకార్యక్రమంలో నాయకులు దేవ సుధాకర్ మాసవరపు సుబ్బారావు ముమ్మిడివరపు ఆంజనేయులు, శెట్టిమి నాగమణి,ముస్కుడి జయశ్రీ, ఎం విజయకుమార్, బి పద్మ రాజ్, ఏ జోసఫ్ రాజ్, పి ఆనందరాజు, పి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలని శక్తివంతంగా తయారు చేయడమే లక్ష్యం







**– ప్రేమాలయంలో సంపూర్ణ వ్యక్తి వికాస శిక్షణ ప్రారంభం**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఇటీవల 10వతరగతి పరీక్షలురాసిన విద్యార్థినిలకు ప్రేమాలయంలో పరిపూర్ణ వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమాన్ని ,సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్సీ,స్టెప్, మానవత, సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని విభిన్న ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థినిలకు వ్యక్తిత్వ వికాసనిపుణుడు, డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు ఆధ్వర్యంలో ఐఐటీ నిపుణులు ప్రొఫెసర్ విజయకుమార్ ,జేఎన్టీయూ కాకినాడ ప్రొఫెసర్ అబ్బన్న, గుంటూరు సైకాలజిస్ట్ డాక్టర్ శ్రీనివాస్,శాంతారాం పలుఅంశాలపై శిక్షణనివ్వనున్నారు. పూర్తిఉచితంగా రెసిడెన్షియల్ పద్ధతిలో రాష్ట్రస్థాయిలో మొట్టమొదటిగా ప్రారంభించిన ఈశిక్షణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఉచిత వసతి భోజనసదుపాయాలనుసయితం ప్రేమాలయం నిర్వాహకులు వెంకటేష్ గురూజీ,సెంటర్‌ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్, మానవత సంస్థ ప్రతినిధులు ఆలపాటి నాగేశ్వరరావు మురళీకృష్ణ తదితరులు ఏర్పాటు చేశారు. ఈ శిక్షణలో యోగ, మెడిటేషన్,స్పోకెన్ ఇంగ్లీష్ సృజనాత్మకత, ఏకాగ్రత, స్వయం నియంత్రణ, వక్తగా తీర్చిదిద్దడం, వంటి అంశాల్లో శిక్షణ ఇస్తున్నారు. ఈశిక్షణా ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జనసేన నాయకులునారాశేషు,ప్రేమాలయం నిర్వాహకులు వెంకటేష్ గురూజీ,మానవతా సంస్థ ప్రతినిధిఆలపాటి నాగేశ్వరావు,మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెనుమదం గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం



**పోడూరు,మేజర్‌న్యూస్:** మండలంలో పెనుమదం గ్రామ రేజర్ల పేటలో 16 కె.వి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను కూటమి నాయకులు ప్రారంభించారు. ఈ కాలనీ వాసులు విద్యుత్తు లోవోల్టేజీ సమస్యతో ఇబ్బందులు అనుభవిస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో నాయకుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోలేదు. దీంతో ఎన్నికలకు ముందు మంత్రి రామనాయుడు దృష్టికి తీసుకువెళ్లగా రాబోయేది మన ప్రభుత్వమేనని, సమస్యను తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కుటమి ప్రభుత్వ అధికారంలోకి రాగానే సమస్య పరిష్కారం జరిగేలా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు మంత్రి రామానాయుడు ఆదేశాలు ఇచ్చారు. దీంతో కొత్తగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ బాబురావు దేవరపూ దొరబాబు కడలి ఆంజనేయులు తంగేళ్ళ సత్యనారాయణ కూటమి నాయకులు పాల్గొన్నారు,

## తహసిల్దార్‌ను కలిసిన రైతు సంఘం నేత 'యర్రం శెట్టి '

**రీ సర్వేలో రైతుల భూ సమస్యలు పరిష్కరించండి**



**నర్సాపురం, మేజర్‌న్యూస్ :** ఇటీవల తాసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఐవివి సత్యనారా యణను రైతుసంఘం జిల్లా నాయకులు యర్రంశెట్టి నాగే శ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళ వారం తాసి ల్దార్ కార్యాలయంలో కలసి పుష్పగుత్యం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న రిసర్వేలో రైతుల భూమి సమస్యలు పరిష్కరించడంలో ప్రాధాన్యత నివ్వాలని,ఎన్నో ఏళ్లుగా అపరిస్కృతంగా ఉన్న భూమి సమస్యలకు పూర్తిస్థాయి పరిష్కారం చూపాలని తాసిల్దారును కోరారు.

## పెంచిన గ్యాస్ ధరను తక్షణమే తగ్గించాలి : సిపిఐ నిరసన




**ఏలూరు,మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ పై 50 రూపాయలు ధరను తక్షణమే తగ్గించాలని అలాగే పెట్రోల్ డీజిల్ ధరలు కూడా కంట్రోల్ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,ఏరియా కార్యదర్శి ఉప్పులూరు హేమశంకర్,బి కేయం యు జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వర రావు, ఏఐటీయూసీ నాయకులు కే కృష్ణమాచార్యులు,పి కిషోర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వమని ఒక పక్కన చెప్పుకుంటూ ప్రజలపై అధిక ధరల భారాన్ని మోపుతుందని విమర్శించారు. మన పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక వలె ఆంధ్రలో కూడా గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే ప్రజలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ధర తగ్గించే వరకు సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగిస్తామని వారు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటి యుసి నాయకులు పుప్పాల కన్నబాబు, ఏ అప్పలరాజు, బుగత జగన్నాధ రావు దత్తు, కడుపు కన్నయ్య ,బల్ల కనక దుర్గారావు, పొట్టేలు పెంటయ్య, బుగ్గల ప్రభాకర్ ,మావూరు విజయ ,జి.స్వాతి ,హకీం,పి రామ్మూర్తి, ఎం ప్రభు,బి జయలక్ష్మి, కే శైలజ, ఎస్ శ్రీను, కే భాస్కర్ రావు ,జి ఈశ్వరరావు, ఎం.సాయి,బి శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# బాలలతో బిక్షాటన ,ఇతర పనులకు వినియోగించినా కఠిన చర్యలు

**– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హెచ్చరిక**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ క్యాంపు కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మంగళవారం జిల్లా బాలల సంరక్షణ అధికారి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లతో సమావేశమై బాలల సంరక్షణ పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా బాలలను భిక్షాటనకు వినియోగిస్తే తీవ్రమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.తల్లిదండ్రులపై పిల్లల ఆర్థిక భారం పడకూడదని ఆలోచన చేసిన ప్రభుత్వం ఉచిత విద్య, పుస్తకాలు, యూనిఫామ్,మధ్యాహ్న భోజనం, పాఠశాలల్లో మంచి మౌలిక వసతులను కూడా కల్పించడం జరిగిందని, ఇన్ని సౌకర్యాలు, సహాయం ప్రభుత్వం నుండి అందుచున్న విషయాన్ని ప్రతి ఒక్క తల్లిదండ్రులు గ్రహించి పిల్లలను పాఠశాలలకు పంపి బాగా చదివించాలని, వేరే పనులలో పిల్లలను పెట్టకూడదని సూచించారు.వేరే పనులకు పిల్లలను వినియోగిస్తే చట్టపరంగా చర్యలు ఉంటాయనిహెచ్చరించారు.జిల్లాలో18 సంవత్సరాల లోపు బాలలతో భిక్షాటన చేయించినట్లుగా కనిపిస్తే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్ లైన్‌టోల్ ఫ్రీ నెంబర్‌కు గాని,నాన్ ఇన్స్టిట్యూషనల్ కేర్ డి.సి.పి.యు ప్రొటెక్షన్ ఆఫీసర్‌బి.నెహెమ్యా సెల్‌నెంబర్ 9391975617కు సమాచారాన్ని అందించాలని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా ఎవరైనా బాలలతో భిక్షాటన చేస్తున్నట్లుగా కనిపిస్తే వెంటనే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ అధికారి సుజాత రాణి మాట్లాడుతూ ఇటీవల జిల్లా బాలల సంరక్షణ కార్యాలయము,పోలీసు సిబ్బంది కలిసి ప్రత్యేక రెస్క్యూ డ్రైవ్ ద్వారా 14 మంది భిక్షాటన చేస్తున్న బాలలను గుర్తించి బాలల సంక్షేమ సమితి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వారి మౌఖిక ఆదేశాల మేరకు లైసెన్సు పొందిన ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలలో తాత్కాలిక వసతి కల్పించడం జరిగిందని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆర్ రాజేష్,బాలల సంక్షేమ సమితి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సభ్యులు పి.వెంకటేశ్వరరావు, సి.హెచ్. రాజేశ్వర రావు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## 'గూడెం' క్యాంపస్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన వీసీ





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** ఆదికవి నన్నయ యూనివర్సిటీ తాడేపల్లిగూడెం క్యాంపస్ ను మంగళవారం వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాంపస్ ప్రాంగణాలను, కార్యాలయాలను, వసతీ గృహాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు తెలియజేశారు. క్యాంపస్ కార్యాలయంలో సిబ్బంది హాజరు, పనితీరుపై ఆరా తీసారు. అధ్యాపకులు నాణ్యమైన విద్య బోధన అందించాలని విద్యార్థుల ఉన్నతని ఆకాంక్షిస్తూ విద్యను బోధించాలని సూచించారు.

సమయపాలన పాటిస్తూ ప్రాంగణాలను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. క్యాంపస్ లోని సిబ్బంది అంతా సమిష్టిగా కృషి చేసి క్యాంపస్ ప్రగతికి పాటుపడాలన్నారు. విద్యార్థులతో ప్రత్యేకంగా మమేకమై వారి సమస్యలు అడుగు తెలుసుకున్నారు. అనంతరం మహిళా వసతి గృహాన్ని సందర్శించి మెస్ లోనే భోజనం చేశారు. విద్యార్థులకు గోరు ముద్దలు తినిపించి, అమ్మలా లాలించి వారి ఆలనా పాలనా అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి ఉన్నత విద్యలో రాణించాలని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. గూడెం క్యాంపస్‌లో వనరులు వసతులు సమకూర్చి క్యాంపస్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు.

## వంట గ్యాస్, పెట్రోల్,డీజిల్ ధరలపై సీపీఐ ధర్నా




**కుక్కునూర్,మేజర్‌న్యూస్ :** పెరిగిన పెట్రోల్,డీజిల్,వంట గ్యాస్ ధరలు తగ్గించాలని కోరుతూ సీపీఐ కుక్కునూరు మండల సమితి ఆధ్వర్యంలో మంగళవారం కుక్కునూరు ప్రధాన రహదారిపై ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కుక్కునూరు కార్యదర్శి మైసాక్షి.వెంకటాచారి మాట్లాడారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు అమాంతం పెరగడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ధరలు తగ్గించాలని, రానున్న రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా సమితి సభ్యులు కొన్నె.లక్ష్మయ్య, కూరాకుల. బాబూరావు,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోగా పిజిఆర్ఎస్ ఫిర్యాదులకు పరిష్కారం




**– జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి**

**భీమవరం,మేజర్‌న్యూస్ :** కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి జిల్లా అధికారులతో మంగళవారం ప్రత్యక్షంగాసమావేశమై,డివిజన్,మండలస్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో వెబ్‌ఎక్స్ ద్వారా ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై శాఖల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్షిస్తున్న, లక్ష్యం మేరకు ఫిర్యాదులు పరిష్కారంకావడం లేదన్నారు.ముఖ్యంగా పంచాయతీరాజ్, గృహనిర్మాణం,మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలలో ఫిర్యాదులు ఎక్కువగా పెండింగ్‌లో ఉన్నాయని సంబంధిత అధికారులు ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.అధికారులు క్షేత్ర స్థాయి సిబ్బందితో సమన్వయంతో పనిచేసి ఫిర్యాదుల పరిష్కారానికి మరింత శ్రద్ధ వహించాలన్నారు.

ఫిర్యాదుదారులకు నోటీసు ఇవ్వకుండా,క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా ఫిర్యాదులు ముగించరాదన్నారు. ఫిర్యాదుదారు సంతృప్తి పడే విధంగా సమస్యపరిష్కారం కావాలన్నారు.ఈసమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా, గ్రామ వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి,వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జెడ్.వెంకటేశ్వరరావు ,సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాద్, డిపిఓ కె.అరుణశ్రీ, జిల్లా బీసీ సంక్షేమ అధికారి జి.గణపతిరావు, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ యు.మంగపతి రావు,జిల్లా గృహ నిర్మాణశాఖఅధికారి జి.పిచ్చయ్య,ఐ.సి.డి.ఎస్ పిడి బి.సుజాత రాణి, తదితరులు పాల్గొన్నారు.

## చెత్త రిక్షాలు ప్రారంభించిన ఎమ్మెల్యే సొంగ రోషన్



**చింతలపూడి,మేజర్‌న్యూస్:** నగర పంచాయితీని స్వచ్ఛ చింతలపూడిగా తీర్చి దిద్దాలి అని శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ పిలుపునిచ్చారు.మంగళవారం సాయంత్రం నగర పంచాయతీ కమిషనర్ పావని ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పుష్‌కార్ట్స్ (రిక్షాలు )ప్రారంభించారు. పరిసర ప్రాంతాలను ఎల్లపుడు పరిశుభ్రంగా ఉంచాలని, చెత్త వేయడానికి చెత్త బుట్టలను పుష్‌కార్ట్సలను ఉపయోగిం చాలని ,పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరు బాధ్యతతీసుకోవాలిఅని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ లోడ్ క్రమబద్ధీకరించుకోండి

**ఏపీ ఈపీడీసీఎల్ డి.ఈ.నరసింమూర్తి**



**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్:** విద్యుత్‌లోడును క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం కల్పించిన సదుపాయాలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీ ఈపీడీసీఎల్ తాడేపల్లిగూడెం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.నరసింహమూర్తి ఒక ప్రకటనలో కోరారు. ఇళ్లకు విద్యుత్ కనెక్షన్ తీసుకున్న వినియోగ దారులు అదనంగా విద్యుత్ ఉపయోగిస్తున్నారన్నారు. విద్యుత్ ఉపకరణాల అవసరంపెరగడంతో విద్యుత్ వినియోగం పెరిగిందన్నారు. ఇటువంటిసందర్భంలో వినియోగదారులు అధికంగా విద్యుత్తును ఉపయోగిస్తున్నారన్నారు. వినియోగానికి తగ్గట్టుగా రుసుము చెల్లించకపోవడంతో పెనాల్టీలు విధించే పరిస్థితి ఏర్పడిందన్నారు.ఇటువంటి పరిస్థితి తలెత్తకుండా ఉండేందుకు వినియోగాన్ని క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం 50% రాయితీ ఇస్తోందన్నారు. ఒక కిలో వాట్ కనెక్షన్ తీసుకున్న వారందరూ క్రమబద్ధీకరించుకోవాలనికోరారు.విద్యుత్ వినియోగ దారులు తమ సమీప విద్యుత్ ఉపకేంద్రాలలో సంప్రదించి విద్యుత్ వినియోగానికి తగ్గట్టుగా రాయితీపై సరఫరాను పెంచుకోవాలని తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రోషన్



చింతలపూడి,మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం రైతులకు ప్రతి విషయంలో అండగా ఉంటుందని ఎంఎల్ఏ సొంగా రోషన్ కుమార్ అన్నారు. మంగళవారం చింతలపూడి మండలంలో రాఘవాపురం గ్రామంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను రోషన్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ధాన్యాన్ని ఆయన పరిశీలించారు.వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ సంచాలకులు బి.నాగ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎం ఎల్ ఏ రోషన్ కుమార్ మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరించి ,రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసి నలబై 8 గంటల్లో డబ్బులు జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వంది అని అన్నారు. రబీ సీజన్లో మద్దతు ధర క్వింటా 2300,ఎ గ్రేడ్ 2320 రూపాయలుగా ప్రభుత్వం మద్దతు ధర అందిస్తుంది అని వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ సహాయ సంచాలకులు బి.నాగ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జె.ముత్తరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు మాటూరి వెంకట్రామయ్య,జన సేన పార్టీ మండల అధ్యక్షుడు చీదరాల మధు బాబు,మండల వ్యవసాయ శాఖ అధికారిని మీనా కుమారి తదితరులు పాల్గొన్నారు.

# 20వ తేదీ వరకు 3వ జోన్‌కు నీటి సరఫరా పెంచాలి

### కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** కేంద్రమైన ఆగిరిపల్లి లో గల మెట్లకోనేరుకు నాగార్జునసాగర్ ఎడమకాలువ 3వ జోన్ కు గత 10 రోజుల క్రితం తెలంగాణ ప్రభుత్వం సాగర్ జలాలను విడుదల చేసిన నేపథ్యంలో నూజివీడు బ్రాంచి కాలువ దాటి నూజివీడు మేజరుకు వారం రోజుల నుంచి వస్తున్న నేపథ్యంలో మంగళవారం ఉదయం నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టుకమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ ఛైర్మన్ ఉప్పు వెంకటేశ్వరరావు, నీటి సంఘాల అధ్యక్షులు, సర్పంచ్ లతో కలిసి ఆగిరిపల్లి మండలం, నూజివీడు మేజర్ ఈదర 0.000 కి.మీ. నుండి మల్లబోయినపల్లి 16.000 కి.మీ. వరకు కాలువ వెంబడి సాగునీటి విడుదలను పరిశీలించి అనంతరం 16.600 కి.మీ. డి.పి. ద్వారా ఆగిరిపల్లి గ్రామంలోని మెట్లకోనేరుకు తాగునీటికోసం విడుదలవుతున్న సాగర్ జలాలను ఈరోజు సాయత్రం మండలంలోని సర్పంచ్లతో కోనేరు లోపల వెళుతున్న తాగునీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా జిల్లా నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్ లోని శాసనసభ్యులు, రాష్ట్ర గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారధి విశేషకృషి వలన, నాగార్జునసాగర్ డ్యామ్ నుండి 280 కి.మీ. సుదూర ప్రాంతం నుంచి ఎన్నో అవరోధాలను దాటి ఆగిరిపల్లి ప్రాంతానికి వచ్చాయని వీటిని వృధా కాకుండా ఆయకట్టుదారులు ఆరుతడి పంటలకు, త్రాగునీటి చెరువులకు పెట్టుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంకా నూజివీడు మేజర్ కు దిగువన రామన్నగూడెం, బాపులపాడు మేజర్ పరిధిలోని ఈదులగూడెం, మల్లవల్లి, రంగన్నగూడెం, రేమల్లె, వేలేరు, కేసరపల్లి మైనర్ పరిధిలోని కొమ్మూరు చెరువు, బండారుగూడెం, గన్నవరం నీటి సంఘాల పరిధిలోని ఆయకట్టుకు ఒక్క చుక్క నీరుకూడా అందలే దని,ఈ తీవ్ర నీటి ఎద్దడి దృష్ట్యా తెలంగాణ ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి,సాగర్ నీటి విడుదలను ఏప్రిల్ 20 వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. 3వ జోన్ కు పూర్తి స్థాయిలో 2000 క్యుసెక్కులు నీటి పరిమాణాన్ని పెంచి నూజివీడు మేజరుకు కనీసం 300 క్యుసెక్కులు విడుదల చేసి, నూజివీడు, గన్నవరం నియోజకవర్గాల్లోని చివరి ఆయకట్టులోని చెరువులకు కనీసం త్రాగునీరు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘాల అధ్యక్షులు పల్లగాని నాగేంద్రరావు, తమ్మిశెట్టి రాంబాబు శోభనాపురం సర్పంచ్ నక్కనబోయిన వేణు, ఆగిరిపల్లి సర్పంచ్ చౌటపల్లి లక్ష్మి విక్టర్ బాబు, ఈదర సర్పంచ్ దొండపాటి ఏసుపాదం,తోటపల్లి సర్పంచ్ ఆరేపల్లి శ్రీనివాసరావు, కొత్త ఈదర సర్పంచ్ బెక్కం రాజగోపాల్, ఆయకట్టు ప్రముఖులు పామర్తి నరసింహారావు, నలజాలహరిబాబు, ముల్లంగి శ్రావణ్ కుమార్, పానుగంటి గోపి,ఎస్.ఎస్.బాబు,ఎన్.ఎస్.పి. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ కుమారుడు కోలుకోవాలంటూ ఎమ్మెల్యే బాలరాజు ప్రత్యేక పూజలు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** సింగపూర్‌లోని స్కూల్లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో అక్కడ చదువుకుంటున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ గాయపడ్డారు. ఈ విషయం చాలా బాధాకరమని, సింగపూర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శంకర్ త్వరగా కోలుకోవాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గుర్వాయిగూడెంలోని శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే బాలరాజును మద్ది ఈవో చందన ఎమ్మెల్యేను ఆలయం మర్యాదలతో సత్కరించారు.

# ఏలూరును పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి : ఎమ్మెల్యే బడేటి చంటి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** నగరంలో శానిటేషన్ ,మురుగు డ్రైన్లు క్లీనింగ్ రోడ్లు పరిశుభ్రంగా ఉంచుటకై నగరంలో 11,12 డివిజన్ల ఉన్న శానిటరీ వర్కర్స్ సానిటరీ ఇన్స్పెక్టర్లు డ్రెయిన్స్ వర్కర్లు, రోడ్డు క్లీనర్స్ సచివాలయం సిబ్బందితో సమీక్ష నిర్వహించి వర్కర్స్‌కి నగరం పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) సూచించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు ఎఎంసి చైర్మన్ మామిళ్ళ పల్లి పార్థసారథి ,మాజీ డిప్యూటీ మేయర్ కో ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం నాయుడు, ఏలూరు మాజీ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ బొద్దాని శ్రీనివాస్,కార్పొరేటర్ కర్రి శ్రీనివాస్,ఆర్నేపల్లి తిరుపతి రావు,సబ్బాన శ్రీనివాస్,చోడే బాలు, జనసేన పార్టీ టౌన్ అధ్యక్షులు కాశీ,టిడిపి మహిళా నాయకులు తవ్వా అరుణకుమారి,నగర కమిషనర్ భాను ప్రతాప్,ఎం. హెచ్.ఓ,మున్సిపల్ సిబ్బంది,పత్రికా సోదరులు,మీడియా మిత్రులు, స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రొయ్య రైతులను ఆదుకోండి : ఎపి రైతు సంఘం డిమాండ్



**ఏలూరు,మేజర్ న్యూస్ :** అమెరికా దిగుమతి సుంకం సాకు చూపి వ్యాపారులు సిండికేట్ గా మారి అమెరికాకు ఎగుమతి కాని రొయ్యల ధరలు తగ్గించి కొనుగోలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించు కోకపోవడం వలన రొయ్యల రైతులు నష్టపోతున్నారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ విమర్శించారు. మంగళవారం అన్నే భవనంలో ఆయన మాట్లాడుతూ నిన్న అమరావతి జరిగిన రొయ్యల రైతులు, ఎగుమతి దారులు, వ్యాపారుల సమావేశంలో 100 కౌంట్ ధర రూ.220 కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకటించిందని అయితే మిగతా కౌంటల ధర ఎందుకు నిర్ణయించలేదని ప్రశ్నించారు. అమెరికాకి ఎగుమతి అయ్యే రొయ్యలు 30 కౌంటు ధర రూ.470 నుండి రూ.410 కి,40 కౌంట్ ధర రూ.415 నుండి రూ.350 కి ధరలు తగ్గించి వేశారని ఆందోళన వ్యక్తం చేశారు. 100 కౌంట్ ధరతో పాటు 90,80,70,60,50,40,30 కౌంట్‌ల ధరలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సరైన ధరలు నిర్ణయించి ఆ ధరల ప్రకారం ఎగుమతి దారులు,వ్యాపారులు కొనుగోలు చేసేలా తగు ఆదేశాలు జారీచేయాలని కోరారు. రొయ్యలు ఉత్పత్తి ధర తగ్గించేలా ఫీడ్ ఫీడ్ ధరలు తగ్గించి నాణ్యమైన సీడ్ అందేలా చూడాలన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన దిగుమతి సుంకం రద్దు అయ్యేలా కేంద్ర ప్రభుత్వం తగిన ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.

# నిర్లక్ష్యం అలముకున్న వ్యవస్థల్లో సమూలమార్పులు

### – పరిశుభ్రంగా ఉంచిన సిబ్బందికి ఒక్కొక్కరికీ రూ.10వేలు : ఎమ్మెల్యే బడేటి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** నిర్లక్ష్యం అలముకున్న వ్యవస్థల్లో సమూలమార్పులు చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే బడేటి చంటి ఉద్ఘాటించారు. అవసరమైతే ప్రక్షాళన దిశగా కూడా అడుగులు వేస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో పారిశుద్ధ్య పరిస్థితులను మరింత మెరుగు పర్చేందుకు ఎమ్మెల్యే బడేటి చంటి ప్రత్యేక దృష్టి సారించారు. దీనిలో భాగంగానే ఇప్పటికే 1,2 సర్కిళ్ళ పరిధిలోని వివిధ సచివాలయాల సిబ్బంది, శానిటేషన్ సిబ్బందితో సమావేశమైన ఎమ్మెల్యే బడేటి చంటి,వారికి పలు సూచనలు చేశారు. పనితీరు మెరుగుపర్చుకోవాలని హితవు పలికారు. లేకుంటే వేటు తప్పదంటూ హెచ్చరికలు జారీ చేశారు. అలాగే తాజాగా మంగళవారం 3,4 సర్కిళ్ళ పరిధిలోని డివిజన్‌లలో పనిచేస్తోన్న పారిశుద్ధ్య సిబ్బంది పనితీరుపై సంబంధిత సచివాలయాల అడ్మిన్ సెక్రటరీలు,శానిటరీ సెక్రటరీలతో సమావేశమైన ఎమ్మెల్యే చంటి,వారిని వివరాలడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది అంతా విధులకు సక్రమంగా హాజరవుతున్నారా? లేదా? అంటూ ప్రశ్నించారు.

అలాగే మెరుగైన పారిశుద్ధ్య పరిస్థితులు నెలకొనేందుకు సిబ్బంది సరిపోతున్నారా? అంటూ అడిగి తెలుసుకున్నారు. విధులకు సక్రమంగా హాజరుకాని పర్మినెంట్ సిబ్బంది, అవుట్ సోర్సింగ్ సిబ్బంది ఎవ్వరిపైనైనా వేటు తప్పదని హెచ్చరించారు. ఇదేక్రమంలో తానిచ్చిన నినాదాన్ని అందిపుచ్చుకుని డివిజన్‌లను అత్యంత పరిశుభ్రంగా ఉంచిన పారిశుద్ధ్య సిబ్బందికి ఒక్కొక్కరికీ 10వేల రూపాయలను సొంత నగదును ఇస్తానని ప్రటించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, కార్పొరేషన్ కమిషనర్ ఎ.భానుప్రతాప్, అదనపు కమిషనర్ జి.చంద్రయ్య, కో – ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, కార్పొరేటర్ కర్రి శ్రీనివాస్, టిడిపి నాయకులు ఆర్నేపల్లి తిరుపతి, మారం అను,బొద్దాని శ్రీనివాస్,చోడే బాలు,తవ్వ అరుణకుమారి,నాగిరెడ్డి కాశీ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రుస్తుం బాధలో ఎంపీపీ జన్మదిన వేడుక



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు మైలా బత్తుల సోనీ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఆమె నివాసం రుస్తుం బాదులో సందడి నెలకొంది. ఉద్యోగులు, మండల పరిషత్ సిబ్బంది, దళిత సంఘాల నాయకులు పుష్పగుచ్చారు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోకాకిలేటి ఆనంద్ కుమార్, వర్ధనపు సుధాకర్, పిల్లి నవరత్నం, దాసరి రాజు, నేతల రమేష్, వర్ధనపు ట్టింకు,మైలా బత్తుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు వేడుకలు





పాలకొల్లు,మేజర్‌న్యూస్: ప్రముఖ సినీ హీరో అల్లు అర్జున్ యువత కుర్మా శ్రీను, కుర్మా వాసు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజీవ్ నగర్‌లో ఉన్న రామానుజుల రచేల్ శాస్త్రి చిల్డ్రన్స్ హోమ్ ట్రస్ట్ ఆశ్రమంలో 40 మంది చిన్నారుల మధ్య బర్తడే కేక్‌ని కట్ చేసి వారందరికీ ఫ్రూట్స్ బిస్కెట్స్,భోజనాలు ఏర్పాటు చేశారు. అనంతరం పెనుమదం బైపాస్ రోడ్‌లో ఉన్న ఆపద్బంధు బ్లడ్ బ్యాంక్ నందు అల్లు అర్జున్ అభిమానులు 12 మంది రక్తదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర చిరంజీవి యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి తులా రామలింగేశ్వర రావు జనసేన పట్టణ అధ్యక్షుడు శిడగం సురేంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలకొల్లు బిడ్డగా చలనచిత్ర చరిత్రలో తనకంటూ ప్రత్యేక.గుర్తింపు సంపాదించుకుని అంచలంచెలుగా ఎదుగుతూ జాతీయ ఉత్తమ నటుడు అవార్డు సాధించి పాలకొల్లు కీర్తి పతాకాన్ని మరొక స్థాయికి తీసుకువెళ్లి తొలి జాతి ఉత్తమ నటుడు అవార్డు పొందిన వ్యక్తిగా సరికొత్త రికార్డు నెలకొల్పారన్నారు. పాలకొల్లులో అల్లు అర్జున్ అభిమానులు , ప్రాణాపాయ స్థితిలో ప్రాణాల కాపాడేటువంటి రక్తదానాన్ని నిర్వహించడం అభినందనీయమని మరిన్ని సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొని అల్లు అర్జున్‌కి ఆయన అభిమానులుగా మంచి పేరు సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 25 సార్లు ప్లేట్లెట్లను దానం చేసిన కె అర్జున్ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాయిరాం, మురళి, సాయి, అభిరామ్, వంశీ,సతీష్, సురేంద్ర, మద్దు వాసు, విన్నకోట గోపి,హర్ష, రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

### చేనేత కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ఏలూరు,మేజర్‌న్యూస్: రాష్ట్రంలో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఏలూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక శనివారపు పేట వీవర్స్ కాలనీలో ధర్నా నిర్వహించారు. ధర్నా ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పిచ్చుక ఆదిశేషు మాట్లాడుతూ వ్యవసాయం తరువాత చేనేత ప్రధాన వృత్తిగా ప్రసిద్ధి చెందిన చేనేత పరిశ్రమ కార్పొరేట్ విధానాల వలన సంక్షోభంలో చెప్పుకున్నదని తత్పరితంగా చేనేత కార్మికులు ఆకలి చావులకు ఆత్మహత్యలకు బలవుతున్నారని వారు తెలిపారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేనేతపై జిఎస్టి వేయడంతో చేనేత రంగం మరింత సంక్షోభంలోకి నెట్టబడిందని వారు

ఆందోళన వ్యక్తం చేశారు రాష్ట్రంలో కథ ప్రభుత్వం నాతన నేస్తం పథకం షెడ్యు కార్మికులకు సహకార సంఘాలలో నేత నేస్తున్న చేనేత కార్మికులకు అమలు జరపలేదు బడ్జెట్లో చేనేతకు కేటాయింపులు కూడా చేయలేదు. మేము అధికారంలోకి వస్తే చేత పరిశ్రమను రక్షిస్తామని జిఎస్టి రీయంబర్స్మెంట్ అమలు చేస్తామని 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పిస్తామని వాగ్దానం చేసి ఉన్నారు జీవో విడుదల చేయడం జరిగింది. రాష్ట్రంలో 2 లక్షల మందికి పైగా చేనేత కార్మికులు ఉండగా కేవలం 93 వేల మందికి మాత్రమే వర్తింప చేస్తామని ఆ జీవోలో ప్రకటించారు చేనేత పై ఆధారపడ్డ పనిచేస్తున్న ప్రతి చేనేత కార్మికునికి ఉపవృత్తుల వారందరికీ ఉచిత విద్యుత్ 200 యూనిట్లు అమలు జరపాలని కోరుతున్నామన్నారు. ధర్నా కార్యక్రమంలో గుత్తి పోతురాజు ఎన్ విజయలక్ష్మి ఎర్ర సాంబశివరావు మువ్వల అన్నపూర్ణ పేదరిక చిన్న వెంకటేశ్వరరావు గుంటూరు సత్యవతి తదితరులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం జిల్లా చేనేత జెడి శాఖ కార్యాలయంలో ప్రతినిధి బృందం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

### సర్వ శిక్ష అభియాన్ ఎపిసితో సమస్యలపై చర్చించిన ఏపీఎస్ టిఏ నాయకులు



ఏలూరు,మేజర్‌న్యూస్: ఏలూరు జిల్లా సర్వ శిక్ష అభియాన్ ఏపీసి పంకజ్ కుమార్‌తో ఏపీ ఎస్‌టిఏ నాయకులు భేటీ అయ్యారు. మంగళవారం ఏలూరు జిల్లా ఎపిసి కె.పంకజ్ కుమార్ ని ఆంధ్రప్రదేశ్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు కలిసిన సందర్భంగా పాఠశాలలో గతంలో జరిగిన నాడు – నేడులో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను పూర్తిచేయాల్సిందిగా కోరారు. అందుకు ఏపీసీ మాట్లాడుతూ మనబడి– మన భవిష్యత్తులో భాగంగా అసంపూర్తిగా మిగిలిపోయిన అదనపు తరగతి గదులు, టాయిలెట్స్, కాంపౌండ్ వాల్స్, మైనర్ రిపేర్లు, పెయింటింగ్స్ కొన్ని ప్రత్యేక సదుపాయాలు చేయడానికి ప్రభుత్వ ఆదేశానుసారం చర్యలు తీసుకుంటున్నట్టు తెలియజేశారు. వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలలు తెరిచే నాటికి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్స్ జిల్లా కేంద్రాల నుండి ఎంఈఓ ల ద్వారా పాఠశాలకు అందజేస్తున్నామని, ఈ కిట్స్ లో బ్యాగ్, షూ,సాక్స్, బెల్టు, యూనిఫామ్, టెక్స్ట్ బుక్స్, వర్క్ బుక్స్, ఆక్స్ఫర్డ్ డిక్షనరీ, దిగువ తరగతి విద్యార్థులకు చిత్రాలతో కూడిన పిక్టోరియాల్ డిక్షనరీ, అదేవిధంగా ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో గిరిజన కోయ భాషలో డిక్షనరీలు అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జి.జే.ఏ స్టీవెన్, ఏలూరు జిల్లా అధ్యక్షుడు కాటి వెంకటరమణ, సహాధ్యక్షులు పిట్టా ఫెదరిక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మంగళం పాండే.బకించంద్ర చటర్జీ. శంకరంబాడి సుందరాచారి వర్ధంతి వేడుకలు...



పాలకొల్లు, మేజర్‌న్యూస్: స్థానిక జివిఎస్‌విఆర్‌యం మున్సిపల్ ప్రాథమిక పాఠశాల నందు ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు మంగళం పాండే.బకించంద్రచటర్జీ.శంకరంబాడి సుందరాచారి వర్ధంతి వేడుకలు నిర్వహించినాము. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవానీప్రసాద్ రాయపూడి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదట స్వతంత్ర సమరయోధుడు మంగళం పాండే అని. భారత స్వతంత్ర సంగ్రామంలో వందేమాతర గీతం ప్రముఖ పాత్ర వహించిందనీ దీనినే రచించిన బకించంద్ర చటర్జీకి. అలాగే ఆంధ్ర రాష్ట్ర గీతమైన మా తెలుగు తల్లికి మల్లెపూదండ రచించిన శంకరంబాడి సుందర చారి కి విద్యార్థినీ విద్యార్థులు పువ్వులతో ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని వి చంద్రకళ పాల్గొన్నారు,

## గోదావరిలోకి దూకి యువకుడు మృతి

యలమంచిలి,మేజర్ న్యూస్ : యలమంచిలి మండలంలోని చించినాడ సమీపంలో గోదావరిలో దూకి యువకుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకొంది, వివరాలలోకి వెళితే మొగల్తూరు కి చెందిన లక్కు శేఖర్ (21) కుటుంబ కలహాల నేపథ్యంలో ఆదివారం ఇంటి నుండి బయటకు వెళ్లి కనిపించక పోవడంతో అతడి తండ్రి వీరాంజనేయులు ఆదివారం రాత్రి యలమంచిలి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో మంగళవారం ఉదయం గోదావరిలో జాలర్ల సహాయంతో పడవలతో గాలించగా మండలంలోని బాడవ సమీపంలో గోదావరిలో శేఖర్ మృతదేహాన్ని కనుకొన్నారు.అనంతరం మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతదేహాన్ని వారి బంధువులకు అప్పగించినట్లు యలమంచిలి ఎస్సై గుర్రయ్య తెలిపారు.

### పెంచిన గ్యాస్ ధరలు వెంటనే ఉపసంహరించాలి

– పెట్రోల్, డీజిల్ ధర లీటర్‌కు

2 రూపాయలు తగ్గించాలి : సిపిఎం



ఏలూరు,మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలని, పెట్రోల్, డీజిల్‌పై కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాన్ని రద్దుచేసి లీటరుకు 2రూపాయలు తగ్గించాలని సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ తరపున జిల్లా కార్యదర్శి ఎ.రవి నేడు ఒక ప్రకటన విడుదల చేశారు. గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్లకు, ఉజ్వల పథకం లబ్ధిదారులకు 50 రూపాయలు చొప్పున కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరను పెంచడం దారుణమని అన్నారు. ఇప్పటికే దేశంలో ప్రజలు పెట్రోల్, డీజిల్, నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి అనేక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచి వారి నడ్డి విరిచే విధంగా వ్యవహరిస్తుందని తీవ్రంగా విమర్శించారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. తెలుగుదేశం ఎంపీల మద్దతుతోనే కేంద్రంలో బిజెపి పరిపాలన సాగిస్తుందని, రాష్ట్రంలోని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం బేషరతుగా కేంద్ర బిజెపికి మద్దతు ఇస్తుందని, ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేసేటప్పుడు బిజెపిని నిలదీయాల్సిన బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ఎక్కడకక్కడ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# చేనేతల సమస్యలు పరిష్కరించాలి

# ఆర్డీవో దాసిరాజుకు చేనేత సంఘం నేతల వినతి



నర్సాపురం, మేజర్‌న్యూస్: చేనేత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆర్డీవో దాసిరాజుకు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం, వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ నాయకులు వినతి పత్రం ఇచ్చారు. మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేనేత కార్మికులు సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు బూడిద జోగేశ్వరరావు.వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ పట్టణ కార్యదర్శి ఒగ్గు సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో నేత నేస్తున్న ప్రతి చేనేత కార్మికునికి అనుబంధ వృత్తులు అయిన నూలు వాడకం. పడుగులు చేయడం, డైయింగు, ఆసు తోడడం, అచ్చులు అతకడం, తదితర అనుబంధ వృత్తులు చేస్తున్న వారందరికీ 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అమలుచేయు మార్గదర్శకాలు వెంటనే విడుదల చేయాలని,నేతన్న నేస్తం కొనసాగించాలని కోరారు.నేతన్న హస్తం మగ్గం నేస్తున్న ప్రతిచేనేత కార్మికునికి ఇవ్వాలని,బోగస్ చేనేత సహకార కార్మికుల సంఘం రద్దు చేయాలని పనిచేస్తున్న సహకార కార్మిక సంఘాలను ప్రోత్సహించాలని చేనేత కార్మికులకు మూడు సెంట్లు స్థలంలో మగ్గం షెడ్డుతో కూడిన ఇంటిని నిర్మించాలని చేనేతకు కేటాయించిన 11రకాల రిజర్వేషన్లనుఅమలు జరపాలని కోరారు. ఈకార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు వాసా రామలింగం, బాళ్ళభవాని ప్రసాద్, పిచ్చుక కొండబాబు, కుందెం బాబాజీ, తూడతిక చంటి, కొమ్మని రాజు, బళ్ళ రమేష్ కుమార్, బత్తుల రామకృష్ణ, సందకర్ల ఐలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఏ కష్టం వచ్చినా పెద్దకొడుకులా పనిచేస్తా

**– ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన విప్ 'బొలిశెట్టి '**



**పెంటపాడు,మేజర్ న్యూస్ :** పెంటపాడు మండలం,దర్శిపర్రు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ప్రారంభించారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా పెద్దకొడుకులా పనిచేస్తానని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. గత ప్రభుత్వంలో ధాన్యం విక్రయించిన తర్వాత కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన పరిస్థితి ఉండేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత రెండు సీజన్లుగా ముందుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. ధాన్యం విక్రయించిన 48 గంటల లోపు రైతుల ఖాతాకు సొమ్ములు జమ అవుతున్నాయన్నారు. గ్రామంలోని మిగిలిన 100 మంది రైతులు సహకరిస్తే ఈనాం భూములను ఆన్ లైన్ చేస్తామన్నారు. ఇప్పటికే కలెక్టర్‌తో మాట్లాడడం జరిగిందని, వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేస్తామని చెప్పారన్నారు. 2019 ఎన్నికల్లో గ్రామం నుంచి తనను గెలిపించారన్నారు. ప్రజలకు తాను రుణపడి ఉంటానన్నారు. గత ప్రభుత్వం రైతులకు సబ్సిడీలు ఇవ్వలేదన్నారు. చంద్రబాబు హయంలో వరి కోత యంత్రాలు,పవర్ టిల్లర్లు అందించామన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మండల వ్యవసాయ అధికారి పార్థసారథి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యుల వారితో పాటు గ్రామ సర్పంచ్ కోలా శేషవేణి, కోడె కాళీ, రుద్ర కాశీ విశ్వేశ్వరరావు, పాలూరి భూపాల్, జనసేన పార్టీ పెంటపాడు మండల అధ్యక్షులు పుల్లా బాబీ,యానాలపల్లి గ్రామ సర్పంచ్, బూరాడ శ్రీను, వల్లూరుపల్లి చందు, చాపల రమేష్, పైబోయిన వెంకటరామయ్య, కాళ్ళ గోపికృష్ణ, గట్టిం నాని తదితరులు పాల్గొన్నారు.

## భీమవరం - అమలాపురం బస్సు ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం,మేజర్ న్యూస్ : ప్రజల సౌకర్యార్థం రద్దీగా ప్రయాణించే రోడ్లలో ప్రణాళిక బద్దంగా కొత్త బస్సులను ఆర్టీసీ ఏర్పాటు చేస్తుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం బస్టాండ్ నుంచి అమలాపురంకు వెళ్లే ఆర్టీసి నూతన ఎక్స్ ప్రెస్ బస్సును మంగళవారం ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను అందించడంలో ఆర్టీసీ ముందుంటుందని, భీమవరం నుంచి అమలాపురంకు 6 బస్సులు ఉన్నాయని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు.

ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా నూతన సర్వీసులను కూడా పెంచుతామన్నారు. ఆర్టీసీ డిపో మేనేజర్ పివిఎన్ వివిఎం సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ప్రయాణికులు త్వరితగతిన వెళ్లేందుకు భీమవరం బస్టాండ్ నుండి ప్రతీ 25 నిమిషానికి ఒక బస్ నడుపుతున్నామని, భీమవరం నుండి పాలకొల్లు–రాజోలు, జగ్గన్నపేట, మామిడికుదురు మీదుగా అమలాపురం వెళ్ళే ఈ సర్వీసును ప్రయాణికులు ఉపయోగించుకోవాలని అన్నారు. అనంతరం జెండా ఊపి బస్సును ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వరరావు, జనసేన నాయకులు వబిలిశెట్టి రామకృష్ణ, పత్తి హరివర్ధన్, యర్రంశెట్టి శివకృష్ణ, ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ వై సురేష్, ట్రాఫిక్ సూపర్ వైజర్స్, యూనియన్ నాయకులు ప్రయాణికులు పాల్గొన్నారు.

## నేడు నూతనంగా నిర్మించిన రోడ్లకు ప్రారంభోత్సవం

**ఇరగవరం,మేజర్ న్యూస్ :** ఇరగవరం రోడ్లో ఇల్లిందలపర్రు,ఏలేటిపాడు, అయినపర్రు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఆర్ అండ్ బి రోడ్లు బుధవారం ప్రారంభించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.శ్రీనివాస్ చెప్పారు. ఈ ప్రారంభోత్సవానికి శాసనసభ్యులు అరిమిల్లి రాధకృష్ణ, నర్సాపురం పార్లమెంట్ సభ్యులు,కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ,మంత్రి బి.సి.జనార్ధన్ రెడ్డి పాల్గొనున్నట్లు తెలిపారు. కొమరవరం,తూర్పువిప్పర్రు రోడ్డు ఉదయం 11.20ని., మార్టేరు, ప్రక్కిలంక రోడ్డు 11.40ని.,అయితంపూడి, కొత్తపాడు రోడ్డు 11.50 నిమిసాలకు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే డా.కామినేని



**కైకలూరు,మేజర్‌న్యూస్:** కైకలూరు ట్రావెల్స్ బంగ్లా వద్ద సీఎం సహాయ నిధి నుంచి హాస్పిటల్ బిల్స్ నిమిత్తం మంజూరైన చెక్కులను లబ్దిదారులకు అందజేసిన శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్,మాజీ శాసన మండలి సభ్యులు కమ్మిలి విఠల్‌రావు, నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు చెక్కులు అందజేశారు. తామరకొల్లు గ్రామం నున్న పాండురంగారావు రూ:22,392 శృంగ వరపాడు గ్రామం నేపల రాజేంద్రప్రసాద్ రూ: 20వేలు శృంగవరపాడు గ్రామం సైదు రాజు రూ.20వేలు చింతపాడు గ్రామం జయ మంగళ వీర్రాజు రూ:41,084 కొవ్వద్ద గ్రామం అంబటి ధనలక్ష్మి రూ.31,084 పెద పుట్లపూడి ధర్మాన్ని నాగ రోజా రూ :36,327 చిన్న తాడినాడ గ్రామం కొల్లాటి వెంకటేశ్వరరావు రూ .53,200 మట్టగుంట గ్రామం తిరుమల శెట్టి శిరో రత్నం రూ 35వేలు కోరగుంటపాలెం గ్రామం ఇనుముల నాగేంద్రబాబు రూ.ఒక1లక్ష3వేలు గురజా గ్రామం నూతక్కి రహేల్ కుమారి రూ.50వేలు సింగరాయపాలెం గ్రామం బుర్ల చంద్రిక రూ30వేల రూపాయలు,సుధా బత్తుల రామభక్త హనుమాన్ రూ: 33 వేల 400 అందించారు.

ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ సుంకం వలన ఆక్వా రంగానికి నష్టం



**కైకలూరు, మేజర్ న్యూస్,** రాష్ట్ర ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ గౌరవ కో– వైస్ చైర్మన్ ఆనం వెంకట రమణారెడ్డి ని విజయవాడ వారి కార్యాలయంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు,ఆక్వా రైతులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కో–వైస్ చైర్మన్ ఆనం వెంకట రమణారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా అమెరికాకు ఎగుమతి అవుతున్న రొయ్యలపై ఇటీవల ఆ దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన ఎగుమతి సుంకం వలన మన దేశ రొయ్యల ధరలు తగ్గడం తద్వారా ఆక్వా రంగం దెబ్బతినే పరిస్థితి ఉందని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆక్వారంగానే ఆదుకోవాలని అలాగే ఆక్వా జోన్ నాన్ ఆక్వా జోన్ తేడా లేకుండా ఆక్వా రైతులందరికీ విద్యుత్ సబ్సిడీ వర్తింప చేయాలని కోరారు. ఈ విషయంపై ఆనం రామనారాయణరెడ్డి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆక్వా రైతులు తిరుమల శెట్టి ఈశ్వర పరశురాముడు, పెద సింగు చంద్రరాజు, కొల్లాటి గోకనేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలపై మరింత భారంగా గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు



పెనుగొండ,మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు రాష్ట్ర ప్రజలపై మరింత భారాలను పెంచే విధంగా ఉందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి షేక్ పాదుషా అన్నారు. మంగళవారం గాంధీ బొమ్మ సెంటర్లో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) చేసిన నిరసన కార్యక్రమంలో మాట్లాడుతూ ఒక పక్క నిత్యావసర వస్తువుల అధిక ధరలతో ఇబ్బంది పడుతున్న గ్రామీణ పేదలతో పాటు మధ్యతరగతి ప్రజలు తరపున కూటమి ప్రభుత్వం కేంద్ర కేంద్రంపై ఒత్తిడి తెచ్చి గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను అరికట్టాలని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్ లీటర్కు రెండు రూపాయలు చొప్పున పెంచిన కేంద్రం తాత్కాలికంగా ఆయిల్ కంపెనీలు భరించాలని చెప్పినా భవిష్యత్తులో పెట్రోల్ డీజిల్ ధరలు పెరగనున్నాయని విమర్శించారు. అమెరికా భారత్ ప్రభుత్వంపై విధించిన 26శాతం టారిఫ్ అనుగుణంగా ప్రజలపై తక్షణం ధరలు పెంచాలనుకోవడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు, నీలా ఆదినారాయణ, మాదాసు నాగేశ్వరరావు, రాజమహేంద్రవరపు వెంకటేష్, బెల్లంకొండ భద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి రథోత్సవం








పాలకొల్లు,మేజర్ న్యూస్: శ్రీ క్షీరరామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శ్రీరామ నవమి సందర్భంగా కళ్యాణ మహోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించారు, మంగళవారం స్వామివారి రథోత్సవ కార్యక్రమం నగర పురవీధులలో వైభవంగా వేళతాళాలతో విచిత్ర వేషధారణలతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ రథోత్సవాన్ని దగ్గరుండి పోలీస్‌శాఖ స్వచ్ఛంద సేవా సంస్థలు, దేవస్థానం సిబ్బంది బాలయ్య కార్యనిర్వాహణాధికారి ముచ్చర్ల శ్రీనివాస రావు నేతృత్వంలో జరిగాయి,

## సిఎస్ఆర్ నిధులతో పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలి

**– అధికారులకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశం**



**భీమవరం,మేజర్ న్యూస్ :** కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సి.ఎస్.ఆర్ ఫండ్స్ వినియోగంపై మంగళవారం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో సి.ఎస్.ఆర్ ఫండ్స్ ద్వారా కమ్యూనిటీ హాల్స్,రోడ్లు, రోడ్ కమ్ డ్రైన్స్, డయాలసిస్ యూనిట్లు, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి దత్తత గ్రామమైన పీఎం లంకలో పీఎం సూర్యఘర్ పథకం ద్వారా 100 ఇళ్లకు సోలార్ ప్యానల్స్ అమరిక, తదితర పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. బెల్ కంపెనీ రూ.70 లక్షలు, ఎన్ఎండిసి రూ.8.60 కోట్లు,బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ రూ.2.50 కోట్లు సిఎస్ఆర్ ఫండ్స్ కింద జిల్లాకు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ ఫండ్స్ ను వివిధ శాఖల ఆధ్వర్యంలో గుర్తించిన పనులను చేపట్టి పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కాన్ఫరెన్స్ లో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కంతి పూడి శ్రీనివాసరావు,డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ గీతా బాయి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పి.సూర్యనారాయణ,జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి శ్రీనివాసరావు, ఏపీఈపీడీసీఎల్ ఎస్.ఇ రఘునాథ బాబు,ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాసరావు, ఏపీ ఎమ్ ఐడిసి ఈఈ, తదితరులు పాల్గొన్నారు.

# టి.నర్సాపురం రోడ్డు అభివృద్ధికి చర్యలు చేపట్టండి

**– శాసనసభ్యులు చిర్రి బాలరాజుకి మరోసారి ప్రజల వినతి**



**టి.నర్సాపురం మేజర్‌న్యూస్ :** టీ.నర్సాపురం మండల పరిధిలోని రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని కోరుతూ మంగళవారం జీలుగుమిల్లి మండలంలోని బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో శాసనసభ్యులు చిర్రి బాలరాజుకి గ్రామస్థుల సంతకాల సేకరణతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టీ.నర్సాపురంకి చెందిన సామాజిక కార్యకర్త యస్‌డినా సర్ పాషా మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గ పరిధిలోని టీ.నర్సాపురం మండలరోడ్లు గతఎన్నో ఏండ్లుగా అభివృద్ధికి నోచుకోక అధ్వానంగా తయారయ్యాయనీ, కూటమి ప్రభుత్వంలో మండల రోడ్లకు మహర్దశ వస్తుందని ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్నారని అన్నారు. టి.నరసాపురంలో నివసిస్తున్న ప్రజలు అత్యవసర పరిస్థితిలో ఎటు వెళ్లాలన్న సుమారు 45 నిమిషాల్లో సమయాన్ని కేటాయించవలసిందే.టి నర్సాపురం టు జంగారెడ్డిగూడెం 32 కిలోమీటర్లు 40 నుంచి 45 నిమిషాలు జర్నీ టీ నర్సాపురం టు చింతలపూడి 12 కిలోమీటర్లు 35 నుంచి 45 నిమిషాల జర్నీ టీ నర్సాపురం టు ఏలూరు55 కిలోమీటర్లు 80 నుంచి 90 నిమిషాలు జర్నీ,మిత్రులు ఈ టైమింగ్స్ అన్నీ ఒక అంబులెన్స్ కు మాత్రమే ఇంకా మన త్రీ వీలర్ ఫోర్ వీలర్ అయితే ఎన్ని నిమిషాల కేటాయించాలో మీరే అర్థం చేసుకోండి అన్నారు. దయచేసి మండల పరిధిలోని రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని, వర్షాకాలానికి ముందే నాణ్యమైన రోడ్లు నిర్మించే విధంగా అభివృద్ధికి గీటుగాయి అయిన రహదారుల నిర్మాణం దీనికై తగు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ని మండల ప్రజల తరఫున విజ్ఞప్తి చేశామన్నారు.

– ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లిన సమస్యలు –గత 35 ఏండ్ల క్రితం అసంపూర్తిగా నిర్మించిన టీ నర్సాపురం – గండిగూడెం రోడ్డు అభివృద్ధి చేయాలి,అసంపూర్తిగా నిలిచిపోయిన బంధం చర్ల రోడ్డు పూర్తి చేయాలి.అంబేద్కర్ సెంటర్ నుండి సినిమా హాల్ సెంటర్ వరకు సిసి రోడ్డు వేయాలి. రోడ్డు పై వర్షపు నీరు నిలవకుండా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలి ,టీ నర్సాపురం మక్కినవారిగూడెం జీలుగుమిల్లి రోడ్డు అభివృద్ధి చేయాలి ,ఎర్రకాలువపై వంతెన నిర్మించి రైతులకు ఉపయోగకరంగా ఉండే విధంగా కొమ్ముగూడెం రోడ్డు అభివృద్ధి చేయాలి ,టీ నర్సాపురం రావికంపాడు రోడ్డు గుంతలు పూడ్చడంతోపాటు అవసరమైన చోట కల్వర్టులు నిర్మించాలి, డబల్ రోడ్డుగా అభివృద్ధి చేయాలి ,చెలక చేను తోటల రోడ్ల నిర్మాణాలకు అభివృద్ధికి కేంద్ర నిధులు మంజూరు చేయించాలి , పచ్చదనం అలముకున్న నందమూరి విద్యాసాగర్ (పెద్ద చెరువు)ప్రాజెక్టు పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి ,మండల పరిధిలో ఇతర రోడ్ల అభివృద్ధికి కూడా తగు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నామని నాసర్ పాష తెలిపారు. టీ. నర్సాపురంలో అసంపూర్తిగా నిలిచిపోయిన డ్రైనేజీ వ్యవస్థ పూర్తి చేయాలి. ఇంకా మిగిలి ఉన్న అంతర్గత సిసి రోడ్లు నిర్మించాలని ఎమ్మెల్యే ని కోరినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి జనసేన మండల అధ్యక్షులు అడపా నాగరాజు, గ్రామ అధ్యక్షులు పాలేటి సత్తిబాబు సమన్వయకర్తలుగా వ్యవహరించగా ఈ కార్యక్రమంలో గ్రామస్తులు షేక్ అబ్బాస్, సయ్యద్ గులాబి, షేక్ లాల్ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# 2,500 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు

**– గోనె సంచులు కొరత లేకుండా చర్యలు : జేసి**





**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో సివిల్ సప్లయిస్ కార్పొరేషన్, సహకార, వ్యవసాయ, రవాణా, అసిస్టెంట్ కంట్రోల్ లీగల్ మెట్రాలజీ, అగ్రికల్చర్ ట్రెండ్ మార్కెటింగ్ శాఖల అధికారులతో మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలుకు అవసరమైన గోనే సంచులు కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. మిల్లుల నుండి సేకరించిన గోనెసంచులు క్వాలిటీతో ఉండాలని అన్నారు. చిరిగిన సంచులు ఏమైనా ఉంటే వెంటనే పరిశీలించి వాటి స్థానంలో కొత్త సంచులను తీసుకునే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 43 రైతు సేవ కేంద్రాలు ద్వారా 2 వేల 5 వందలు మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దీనిలో భాగంగా గోనే సంచులు,హమాలీలు రవాణా సౌకర్యాలు ఏర్పాట్లు చూసుకోవాలన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే జిల్లా కంట్రోల్ రూమ్ 8121676653 తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డీఎస్ఓ ఎన్.సరోజ, జిల్లా సహకార శాఖ అధికారి ఎం.నాగరాజు, జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ టింగ్ అధికారి సునీల్, అసిస్టెంట్ కంట్రోల్ లీగల్ మెట్రాలజీ నాగ రాజారావు, జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్,పెట్రోల్,డీజిల్ ధరలు తగ్గించాలి : సిపిఐ




**భీమవరం,మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్,పెట్రోల్,డీజిల్ ధరలు ప్రజలు మోయలేని భారమని తక్షణమే పెంచిన ధరలు ఉపసంహరించుకోవాలని జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలపై మంగళవారం సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో భీమవరం ప్రకాశంచౌక్ వద్ద ధర్నా నిర్వహించారు.ధర్నా నుద్దేశించి కోనాల మాట్లాడుతూ ఓట్ల కోసం ఎన్నికలకు ముందు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించిన మోడీ నేడు మళ్లీ వాటి ధరలను పెంచడం దివాళాకోరుతనానికి అద్దం పడుతుందన్నారు.

గ్యాస్‌పై ఏభై రూపాయలు,పెట్రోల్,డీజిల్‌పై రెండు రూపాయలు పెంచడం దారుణమన్నారు. అధిక ధరలుతగ్గిస్తామని,ప్రజల్లో కొనుగోలు శక్తిని పెంచుతామని పదకొండేళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన మోడీ ఇప్పటికి పది పన్నెండు సార్లు పెట్రో, డీజిల్, గ్యాస్ ధరలు పెంచాడం జరిగిందని కోనాల మండిపడ్డారు. ధర్నాకు సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు, యు. హేమశంకర్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, ఎం.సీతారాం ప్రసాద్, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి, ఛాన్ భాషా,సిపిఐ నాయకులు నాగిడి శాంతమూర్తి, కె. మల్లేశ్వరరావు, మల్లుల శ్రీనివాస్, గోపాలకృష్ణ,వీరవల్లి బాబ్జీ, నీలాపు శ్రీను, రెల్లా రాము తదితరులు నాయకత్వం వహించారు.

# అకాల వర్షం - అపార నష్టం

**– రాలిపోయిన మామిడి,జీడి మామిడి**
**– నేలకొరిగిన చెట్లు – నిలిచిన విద్యుత్ సరఫరా**



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** అకాల వర్షం అపార నష్టాన్ని మిగిల్చింది. చేతికి వచ్చిన పంటను కాపాడుకునేందుకు రైతుల పడ్డకష్టంవర్ణనాతీతం. పంటను కాపాడుకునేందుకు కొంతమంది రైతులు ఇంట్లో పిల్లలను తీసుకుని పొలాలకు పరుగులు పెట్టారు. మంగళవారం సాయంత్రం విపరీతమైన గాలి వర్షం రావడంతో పెద్ద పెద్ద చెట్లు కొమ్మలువిరిగినేలకొరిగాయి.స్థానిక కొమ్ముగూడెం సెంటర్లోని గిరిజన బాలుర వసతి గృహం వద్ద, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్దభారీవృక్షలువిరిగిరోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించుకు పోయింది. వాహనాలు రాకపోకల కు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.బ్యారన్ పొగాకు, భార్లీ పొగాకు, నాటు పొగాకురైతులు బరకాలు,తారుబల్లలుపట్టుకొనిపరుగులు తీసారు. పొగాకు తడవకుండా కాపాడుకునేందుకునాన కష్టాలు పడవలసి వచ్చింది.మామిడి,జీడి మామిడి రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.గాలికిమామిడి,జీడిమామిడికాయలు రాలిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 11 గంటల వరకు విద్యుత్ లేకపోవడంతో గృహ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## నేడు 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంకా దినకర్ రాక



**భీమవరం,మేజర్ న్యూస్ :** 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ ఈ నెల 9న భీమవరం రానున్నట్లు జిల్లా సమాచార శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. 9వ తేదీ రాత్రి 7 గంటలకు మచిలీపట్నం నుండి రోడ్డు మార్గాన బయలుదేరి రా.9 గంటలకు భీమవరం చేరుకుని రాత్రి బస చేస్తారు. 10 తేదీ ఉదయం 10:30 గంటల నుండి మ.2.30 గంటల వరకు జిల్లా కలెక్టరేట్ లోని వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని వివిధ అంశాలపై సమీక్షిస్తారు. భోజన విరామం అనంతరం సా.4 నుండి 5 గంటల మధ్య స్థానిక ఎన్డిఏ నాయకులతో సమావేశం అవుతారు. సా.5 గంటల నుండి రా.8:30 వరకు అతిథి గృహంలో ఉంటారని జిల్లా సమాచార శాఖ ఆ ప్రకటనలో తెలిపింది.

## కోడి వ్యర్థాల ఐషర్ వ్యాన్ సీజ్ : కేసు నమోదు




**పెదపాడు,మేజర్ న్యూస్ :** నూజివీడు డిఎస్పి కెవివిఎన్ వి ప్రసాద్ పెదవేగి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు ఆదేశాలపై పెదపాడు ఎస్ఐ కట్టా శారదా సతీష్ కోడి వ్యర్థాలు అక్రమ రవాణాపై చర్యలు తీసుకుంటున్నారు. మంగళవారం ఎస్ఐకి రాబడిన సమాచారం మేరకు వాహన తనిఖీలు నిర్వహించాగా వసంతవాడ ఐషర్ ఎపి 39 యుఎం 8241 వాహనంలో కోడి వ్యర్థాలు కలిగి ఉన్న లారిని లారీలో ఉన్న కోడి వ్యర్థాలను సీజ్ చేశారు. వాహన డ్రైవర్,వాహన యజమాని, చేపల చెరువు యజమానిలాపై కేసును నమోదు చేసినట్లు తెలిపారు. కోడి వ్యర్థాలను ధ్వంసం చేయడం జరుగుతుంది అని ఎస్ఐ శారద సతీష్ తెలిపారు.